# ప్రజల ఆశాజ్యోతి.. ప్రజాజ్యోతి

-సమన్యాయం పాటించే పత్రిక ప్రజాజ్యోతి

-అవినీతి అంతం -ప్రజాజ్యోతి పంతం

-బోథ్ ప్రాంతంలో దూసుకుపోతున్న పత్రిక

-బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
సోమవారం | 13 | జనవరి | 2025 ◆ పేజీలు : 7





# రక్తదానం చేద్దాం... ప్రాణాలను కాపాడుదాం...

**హెడ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ సేవలను గ్రామ స్థాయిలలో విస్తరింపజేయాలి**

**ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**

*ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 12, (ప్రజాజ్యోతి)*

రక్తహీనతతో పాటు ప్రాణాపా య స్థితిలో ఉన్న వారికీ రక్తదా నం చేయడం వల్ల నిండు ప్రా ణాలను కాపాడిన వాళ్ళమ వుతామని,రక్తదానం అన్నిదా నాల కంటే గొప్పదానమని ఖా నాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పే ర్కొన్నారు. ఆదివారం ఉట్నూర్ మండలంలోని సరస్వతిశిశు మందిర ఆవరణలో హెడ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్యఅథి తిగా హాజరయ్యారు.ముందుగా స్వామి వివేకానంద చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో పాల్గొని మాట్లాడారు. సమాజ హితం కోసం హెడ్ స్వ చ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నిరు పేద విద్యార్థులకు, రైతులకు, ప్రజలకు ఎల్లవేళలా అన్ని రకా లుగా సహాయ సహకారాలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తు న్నారని తెలిపారు. నిస్వార్థం తో చేస్తున్న ఈ సేవలను ప్రజ లేప్పుడు మర్చిపోరని అన్నారు. గ్రామీణ స్థాయిలలో హెడ్ సొసైటీ సంస్థ సేవలను విస్త రింపజేయాలని సూచించారు. అనంతరం రక్తదాన శిభిరంను ప్రారంభించారు. రక్తదానం చేసి న యువకులకు పండ్లను పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ సొసైటీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జాదవ్ శ్రీకాంత్, జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంత్ రావ్, ఆదిలాబాద్ జిల్లా ఆర్టీఎ మెంబర్ దూట రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అ బ్దుల్ ఖయ్యుం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లింగంపల్లి చంద్ర య్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇక్బాల్, మాజీ సర్పంచ్ లు మర్సుకొల తిరుపతి, భీమన్న, కాంగ్రెస్ నాయకులు దాసండ్ల ప్రభాకర్, హెడ్ సంస్థ అధ్యక్షు డు జాదవ్ శ్రీనివాస్, ఉపాధ్య క్షుడు రాథోడ్ శ్రీకాంత్, డైరెక్టర్ శ్రీనాథ్, సెక్రెటరీ జయల క్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

**మాజీమంత్రి జోగు రామన్న**



*ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 12 (ప్రజాజ్యోతి)*

తన వాక్చాతుర్యంతో ప్రపం చానికి భారతదేశ ఖ్యాతిని చాటి చెప్పిన ఏకైక వ్యక్తి స్వామి వివేకానంద అని ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన సూక్తులకు అనుగుణంగా నడు చుకోవా లని మాజీ మంత్రి జోగు రామ న్న పిలుపునిచ్చారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి ఉత్స వాలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వివేకానందా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ వివేకానంద స్వామి ఆలోచనల శక్తి సామ ర్థ్యాలపై ప్రపంచ దేశాలను అ లోచింపజేసేలా ప్రభావితం చే సాయని అన్నారు. అతి చిన్నవయసులు ఎంతో పరదర్శక మైన ఆలోచనలు చేసి భారతదేశ క్యాతిని నిలబెట్టినారని పేర్కొన్నారు. యువత పారద ర్శక ఆలోచనకు, ధనిక, బీద అని తేడాలు ఉండవని వివేకా నంద స్వామి ఆలోచన విధా నం ఆయన స్పూర్తితో యువత మరింత స్పూర్తి వంతమైన ఆలోచనలతో ముందుకు పోవాలని సూచించారు.

# వివాహితను కాపాడిన పోలీసులు

**అభినందించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల**

*నిర్మల్ టౌన్, జనవరి 12 (ప్రజాజ్యోతి)*



క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రాణాంతకంగా మారటం సహజం. ఇలా కుటుంబ కలహాలతో ఆత్మ హత్యా యత్నం చేసిన మహి ళను పోలీసులు కాపాడారు. ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో ఒక వివా హిత కుటుంబ కలహాలతో వివాహిత క్షణికావేశంలో ఆత్మహత్యకు నిర్ణయించింది. స్థానిక కంచరోని చెరువులోకి దూకి ఆత్మహత్యా యత్నానికి పాల్పడుతున్న విషయాన్ని అటుగా వెళ్తున్న కొంతమంది పోలీసులకు చేరవేశారు. పట్టణ బ్లూ కోల్ట్స్ సిబ్బంది కానిస్టేబుళ్లు ఎన్. గణేష్, తిలక్ లు సంఘటన స్థలానికి చేరుకొన్నారు. వివాహితను ఆత్మహత్య

మిగతా 2 లో...

# అధికారులు సమన్వయంతో... ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి


**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా**

**జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా లోని ఆయా మండలాల అధి కారులకు ఆదేశాలు**

*ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 12 (ప్రజాజ్యోతి)*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను జిల్లాలోని అన్ని మండలాల అధికారులు సమ న్వయంతో విజయవంతంగా, సక్రమంగా అమలు చేయాలని ఐటి డిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలిసి సంబంధిత జిల్లా అధికారులు సబ్ కలెక్టర్, ఆర్డీవో, జడ్పీ సీ ఈవో, ఎంపి డిఓ లు, తహసీ ల్దార్ , ఎంపిఓ లతో రైతు భరో సా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన విధి విధానాల పై గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టను న్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల

మిగతా 2 లో...



## ప్రజల ఆశాజ్యోతి.. ప్రజాజ్యోతి

బోథ్, జనవరి 12 (ప్రజాజ్యోతి)

సమన్యాయం పాటిస్తూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా వా ర్తలు ప్రచురిస్తూ అవినీతి అంతానికి తనవంతు పాత్ర పోషిస్తున్న ఏకైక పత్రిక ప్రజాజ్యోతి అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ కొనియాడారు. ఆదివారం నేరడిగొండ మండల కేంద్రం లోని ఎమ్మెల్యే నివాసంలో ప్రజాజ్యోతి దినపత్రిక నూతన సంవత్సరం(2025)క్యాలెండర్ ను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్ర జాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ దేగల శంకర్ తో కలిసి ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ మాట్లాడుతూ అణగా రిన వర్గాల ప్రజల ఆశాజ్యోతి ప్రజాజ్యోతి అని కొనియాడా రు. అవినీతి అంతం ప్రజా జ్యోతి పంతంగా సాగిపోవాలని ఆకాంక్షించారు. అలాగే బోథ్ ప్రాంతంలో అనతి కాలంలోనే శరవేగంగా దూసుకుపోతున్న ఏకైక పత్రిక ప్రజాజ్యోతి అని చెప్పారు. ముఖ్యంగా సమస్య లపై అందరి పట్ల సమన్యా యం పాటిస్తూ కథనాలను వె లుగులోకి తెస్తున్న పత్రిక ప్రజా జ్యోతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజక వర్గ ప్రజాజ్యోతి ప్రతినిధి షేక్ అలీ, ఇచ్చోడ పాత్రికేయులు ఏనుగు శివారెడ్డి పలువురు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

## వివాహితను కాపాడిన పోలీసులు...

(మొదటి పేజీ తరువాయి...)

చేసుకోకుండ నివారించగలిగారు. ఆమెను వారి కుటుంబ సభ్యులకు అప్పగించి ఆమె కుటుంబీకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ ఉదంతంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ప్రశంసించారు.

## అంతర్జాతీయ శాంతి సదస్సులో అభినందనలు



బోథ్, జనవరి 12 (ప్రజాజ్యోతి)

బోథ్ మండలం కౌర బి గ్రామానికి చెందిన యువకుడు వెండి సోమేశ్వర్ దక్షిణాసియా అంతర్జాతీయ శాంతి సదస్సులో ప్రశంసలు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వెండి సోమేశ్వర్ వివరాలను తెలుపుతూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో జరుగుతున్న సౌత్ ఏషియా పీస్ ఇంటర్నేషనల్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రాముఖ్యతను చాటుతూ ప్రసంగంతో పాటుగా రాష్ట్రం తరపున తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలను యువతి యువకులతో కలిసి మన కళ నైపుణ్యాలను ప్రదర్శించినందుకు గాను అభినందనలు అందుకున్నట్లు తెలిపారు. అలాగే నేషనల్ యూత్ ప్రాజెక్ట్ 9 రాష్ట్రల అధ్యక్షులు కన్నె యదమరాజు చేతుల మీదుగా వివేకానంద జయంతి వేడుకల్లో భాగంగా ప్రశంసా పత్రాన్ని పొందినట్లు తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వివిధ జిల్లాల నుండి పలువురు యువతి యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలియజేశారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు

బజార్‌హత్నూర్, జనవరి 12, ప్రజాజ్యోతి

బజార్ హత్నూర్ కేంద్రంలో హనుమాన్ మందిరం వద్ద సంక్రాంతి పండుగ సందర్బంగా, ముగ్గుల పోటీలు ప్రతి సంవత్సరము లాగానే, ఈ సంవత్సరము కూడ చట్ల నంద కుమార్ (అమెరికా) ఆధ్వర్యంలో హనుమాన్ మందిరం వద్ద తేది 14/01/2025 మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు మహిళ మణులకు ముగ్గుల పోటీలు నిర్వహించబడును. ఈ పోటీలలో గెలపొందిన వారికి ప్రథమ బహుమతి 2500,రెండవ బహుమతి 2000,మూడవ బహుమతి 1500రూపాయలు నగదు బహుమతులు చట్ల నంద కుమార్ NRI అంద జెస్తారు. పోటీలలో పాల్గొనేవారికి కొన్ని నిబంధనలు: 1,ముగ్గులను స్వంతగా తెచ్చుకోవాలి . 2 ముగ్గులు ఉదయం 11గంటల నుండి 1గంటల వరకు మాత్రమే . 3 ముగ్గుల పైన మీ పేర్లు వ్రాయకూడదు నెంబర్లు కేటాయిస్తాం . 4 ఎంపిక చేసేటప్పుడు వాడిన కలర్స్, వేసిన తీరు వారి నైపుణ్యం బట్టి ఎంపిక ఉంటుంది. 5 మొగ్గులు భారతీయ సంప్రదాయానికి,సంస్కృతి అద్దం పట్టేటట్లుగా ఉండాలి. ముగ్గులు వేసేటప్పుడు అచ్చులు వాడరాదు. మీ చేతి కళను మాత్రమే ఉపయోగించాలి . 6. ఇంతకు ముందు వేసిన మొగ్గు వేయరాదు. 7. ఎంపిక తుది ఫైనల్ నిర్వాహకులదే. అని ఓ ప్రకటనలో తెలియజేశారు.

# అధికారులు సమన్వయంతో...
# ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

అమలును జనవరి 26 న ప్రారంభించను న్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని, క్రి యాశీల పాత్రను పోషించాలని గూగుల్ మీట్ ద్వారా పేర్కొన్నారు.

### రైతు భరోసా పథకం

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు రూ. 12,000 భూ భారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుం దని, అలాగే ఇళ్లు (లేదా) కాల నీలు గా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూ ములు, లేఅవుట్ చేసిన భూ ములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మిం చిన భూములు, వివిధ ప్రభు త్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టల తో నిండి, సాగుకు అ నువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో ఈ భూముల వివరా లను సేకరించాలని, 16 వ తే దీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏఈఓ, ఆర్ఐ, సర్వేయర్ లు ఒక బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పని చేయాలని, ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అ న్ని సర్వే నంబర్ లను క్షేత్రస్థా యిలో సందర్శించి, వ్యవసా యానికి యోగ్యం కానీ భూ ములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండల స్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాప్ లను పరిశీలించాలన్నా రు. ఈ యోగ్యం కాని భూము ల జాబితాను ఎటువంటి పొర పాట్లకు తావులేకుండా అత్యం త జాగ్రత్తగా రూపొందించాల ని, ఈ జాబితాను గ్రామ సభ ల్లో ప్రదర్శించాలని, చదివి విని పించాలని, చర్చించిన తర్వాత నే వెల్లడించాలని తెలిపారు.

### ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవ సాయ కూలి కుటుంబానికి రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవ త్సరానికి గాను కనీసం 20 రో జులు ఉపాధి హామీ పని దినా లు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర స్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీక రించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటా రని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పని చేయాల ని, అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాం టి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమో దించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అ భ్యంతరాలు గ్రామసభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### కొత్త రేషన్ కార్డులు

కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్య రేఖకు దిగు వన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుం బాల జాబితా ప్రకారం పరిశీ లించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియ కు బాధ్యులుగా ఉంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేక రించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫార్మ్ లో కుటుంబాల సమగ్ర వివరాలను త ప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబి తాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపిం చాలని, చర్చించిన తర్వాతే అమోదించడం జరుగుతుం దని స్పష్టం చేశారు.

### ఇందిరమ్మ ఇళ్ల పథకం

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీఓ నంబర్ 7 ప్రకారం దారి ద్ర్యరేఖకు దిగువన ఉన్న గృ హాలు, ఇళ్లు లేనివారు, పూరి గుడిసెలో ఉన్నవారు, అద్దె ఇళ్ల లో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హు లను తెలిపారు. ఇందులో భా గంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువుల కు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికు లు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్ప ష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18లోగా ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటా యించేందుకు గాను ఏఐ, జియోట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించా రు. అలాగే ఏమైనా పొరపా ట్లు ఉంటే పీడీ హౌసింగ్ కు పంపించాలని, వివరాలను సరి దిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు. అదే విధంగా గ్రామసభల నిర్వ హణకు యాక్షన్ ప్లాన్ ను త యారు చేయాలని, గ్రామ సభ లకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయ తీ కార్యదర్శి బృందంగా ఏర్ప డాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దా ర్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహ సీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియ మించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రి యలు మండల ప్రత్యేక అధి కారులు క్షేత్రస్థాయిలో పరిశీ లించి, బాధ్యతగా వ్యవహరిం చాలని సూచించారు. ఈ ప్రక్రి యకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవా లని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామసభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.

## మహా కుంభమేళాకు తరలిన సోనాల యువకులు



బోథ్, జనవరి 12 (ప్రజాజ్యోతి)

బోథ్, మండలంలోని సోనాల గ్రామానికి చెందిన యువకులు ప్రయాగ్ రాజ్ లో నిర్వహిస్తున్న మహాకుంభమేళా కార్యక్రమానికి ఆదివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో వారు యాత్ర వివరాలను తెలుపుతూ సహి స్నానం తో కుంభ మేళ ప్రారంభం లో పాల్గొని అక్కడి నుండి అయోధ్య కాశీ దర్శనం చేసుకొనున్నట్లు తెలిపారు. ఈ మహకుంబ మేళ 144 సంవత్సరాలకు ఒకసారి వస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రపంచం లోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సదస్సు అని తెలిపారు. తరలిన వారిలో బాదల్ సింగ్, కిరణ్ కుమార్, భూపేందర్ సింగ్, నాన్నక్ సింగ్, కాగ్ని గణేష్, సోమ సురేష్ లు ఉన్నారు.

## వివేకానందుని యువత ఆదర్శంగా తీసుకోవాలి : టిజివిపి

**తెలంగాణ విద్యార్థి పరిషత్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్**

నిర్మల్ టౌన్, జనవరి 12 (ప్రజాజ్యోతి)



యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నిర్మల్ జిల్లా నిర్మల్ పట్టణంలో ఆదివారం నాడు వివేకానంద జయంతి 162 సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది నాయకులు మాట్లాడుతూ వివేకానందుని ప్రవచనాలు యువతరానికి ఎంతో మేలు చేస్తాయని ప్రతి ఒక్కరూ వాటిని పాటిస్తే జీవితం ప్రశాంతంగా తద్వారా సంఘంలో మంచి వ్యక్తిత్వం గల వాళ్లు గా నిలబడతారని అన్నారు ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణ కన్వీనర్ మంగళారపు దీక్షిత్ హరీష్ భరత్ మిథున్ నాగేష్ కృష్ణ హరిదాస్ టీజీవిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### భయం లేనివారు ఆత్మవిశ్వాసం గలవారు జీవితంలో గొప్ప విజయాలు సాధిస్తారు స్వామి వివేకానంద




**బజార్ హత్నూర్, జనవరి 12, ప్రజా జ్యోతి**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు జరిపి నివాళులు అర్పించారు, కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన యూత్ ఐకాన్ భారత దేశ గొప్ప ఆధ్యాత్మిక గురువులలో ఒకరైన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా భారత దేశాన్ని జాగృతము చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి అతనికి ఉంది గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్లి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు భారత దేశాన్ని ప్రేమించి భారతదేశం మళ్లీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు, స్వామి వివేకానంద అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది ఎంతోమంది అతనికి శిష్యులయ్యారు పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే తూర్పు దేశాల తత్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మాత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్)లో 1893లో ప్రవేశ పెట్టాడు అక్కడే షి కాగోలోను అమెరికాలోని ఇతర ప్రాంతాలలోనూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు తిరిగి భారతదేశం వచ్చి రామకృష్ణమఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు 39 ఏళ్ల వయసులోనే మరణించాడు అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని (జాతీయ యువజన దినోత్సవంగా) ప్రకటించింది

## స్వామి వివేకానంద దినోత్సవ వేడుకలు

**బజార్ హత్నూర్, జనవరి 12, ప్రజా జ్యోతి**



బజార్ హత్నూర్ మండల కేంద్రంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాథమిక పాఠశాలలో స్వామి వివేకానంద వేడుకలు జరిపి నివాళులు... అర్పించారు ఈ కార్యక్రమంలో, సహాయ కార్యదర్శి చట్ల విలాస్, పాఠశాల పోషకులు పడిపెల్లి గంగయ్య, ప్రధానాచార్యులు వొర్నీ వెంకటరమణ, మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన యూత్ ఐకాన్, భారతదేశ గొప్ప ఆధ్యాత్మిక గురువులలో ఒకరైన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఈ పర్వదినాన్ని భారతీయులు ప్రతి సంవత్సరం జాతీయ యువజన దినోత్సవం గా జరుపుకుంటాము. స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రాలకు సంబంధించి సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడు. ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలు. ఇప్పటికీ యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయి. 19వ శతాబ్దపు చివర్లో హిందూ మతాన్ని ప్రపంచంలోని ప్రధాన మతాలలో ఒకటిగా నిలిపిన ఘనత ఆయనది. చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళన సభలో ఆయన చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం నేటికీ ప్రపంచం అంతా గుర్తుచేసుకునేదిగానే నిలిచి ఉంది. అదో అద్భుత సంఘటన. తన బోధలతోనే యువతలో చైతన్యాన్ని నింపాడు. ఇనుపనరాలు, ఉక్కు కండరాలున్న వందమంది యువకులను ఇస్తే ఈ దేశాన్ని మార్చి చూపిస్తాను అన్న మహా ద్రష్ట. ఈ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతరం చేతుల్లోనే ఉన్నదని 100 ఏళ్లకు పూర్వమే చాటిన దార్శనికత స్వామి వివేకానందునిది. అని అన్నారు అలాంటి మహనీయుని జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం జరుపుకున్నారు

# వాటర్ ట్యాంక్ ఎక్కి..మతి స్థిమితం లేని వ్యక్తి హంగామా

### – సురక్షితంగా కిందికి దింపిన బోథ్ పోలీసులు

**బోథ్ జనవరి 12 (ప్రజా జ్యోతి)**



బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలోని గ్రామ పంచాయతీ సమీపం వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి హంగామా సృష్టించిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఒకసారి వివరాలను పరిశీలించినట్లయితే మండలంలోని రఘునాథ్ పూర్ గ్రామానికి చెందిన రాథోడ్ బలిరాం అనే వ్యక్తి మానసికంగా కృంగిపోయి మతిస్థిమితం సరిగా లేకపోవడంతో వాటర్ ట్యాంకు ఎక్కి దూకుతానని బెదిరించడమే కాకుండా కొద్దిసేపు హల్ చల్ హంగామా సృష్టించారు. దీంతో సమాచారం అందుకున్న బోథ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆ వ్యక్తిని సురక్షితంగా కిందికి దింపడంతో కథ సుఖాంతం అయింది. దీంతో ఊపిరి పీల్చుకున్న కాలనీవాసులు. ముఖ్యంగా గ్రామ ప్రజలు పోలీసులు కాపాడిన తీరును శభాష్ పోలీసులు అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ దిశెట్టి శ్రీనివాస్, రాహుల్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఆడే గజేందర్

**బోథ్, జనవరి 12 (ప్రజా జ్యోతి)**



బోథ్ మండలంలోని ఘనపూర్ గ్రామంలో జాగృతి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఆదివారం బోథ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ప్రారంభించారు. ఈ క్రమంలో జాగృతి అభివృద్ధి కమిటీ వారు తెలుపుతూ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘన్ పూర్ లో ఉన్న మైదానంలో కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం క్రీడాకారులను ఉత్సాహ పరచడానికి నాయకులు క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడినట్లు పేర్కొన్నారు. అలాగే రెండు రోజుల పాటు జరిగే ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి 30 టీంలు ఆడనున్నాయని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ బద్దం పోత రెడ్డి, యువ నాయకుడు యండి సద్దాం నాయకులు బలరాం జాదవ్ అంకుష్ శ్రీధర్ ముండే సత్య నారాయణ నాయక్ , బాబు రావు, కొమ్రంభీమ్ యూత్ సేవాలల్ యూత్ క్రాంతి కిరణ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు




**నిర్మల్ అర్బన్ జనవరి 12 (ప్రజాజ్యోతి)**

జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వివేక్ చౌక్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, స్వామి వివేకానంద తన బోధనలతో యువతను సాధ్మార్గంలో నడిపించారాని తెలిపారు. యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, పెటా అధ్యక్షులు భోజన్న, యువకులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**బోథ్, జనవరి 12 (ప్రజా జ్యోతి)**

బోథ్ మండలంలోని కౌఠ బి గ్రామం లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను వివేకానంద యూత్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ దేశానికి ఆదర్శ ప్రాయులుగా ఎన్నో మేలుకోలుపులతో దేశాఖ్యాతీని ప్రపంచవ్యాప్తంగా నలు దిక్కుల చాటిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. అలాగే నేటి యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తిసుకొని ముందుకుసాగాలి అని తెలిపారు. ముఖ్యంగా ఆయన యువతకు ఇచ్చిన సందేశం ఎప్పటికీ ప్రేరణగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో విడిసి అధ్యక్షులు బడాల శ్రీకాంత్, స్వామి వివేకానంద యూత్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**బజార్ హత్నూర్, జనవరి 12, ప్రజా జ్యోతి**



బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని గిర్నూర్ గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన, ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గిర్నూర్ గ్రామానికి చెందిన మోచేతుల నారాయణ, మరియు షేక్ షారుక్, మరియు అస్తం సత్యనారాయణ, మరియు అయిల ఆశన్న, మరియు వి. అడేళ్ళు, మరియు అరుణ్, ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం లక్కం నారాయణ కాలికి గాయమై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని పలకరించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని పరామర్శించి గాయపడిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రేమ్ సింగ్ బాపుకు ఘన సన్మానం



నార్నూర్ జనవరి 12(ప్రజా జ్యోతి )

నార్నూర్, 46వ కృప దినోత్సవంను పురస్కరించుకుని బంజారాల ఆరాధ్య దీక్షగురువైన శ్రీ ప్రేమ్ సింగ్ బాపు ని శనివారం రోజున కొత్తపల్లిలో కలిసి వారి ఆశీర్వాదము తీసుకుని వారిని బంజారా రచయితల వేదిక గౌరవ అధ్యక్షులు కవన కోకిల జాదవ్ బంకట్ లాల్ మరియు లంబాడీ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ వినోద్ కుమార్ జాదవ్, బంజారా రచయితల వేదిక అధ్యక్షులు డాక్టర్ ఇందల్ సింగ్ బంజారాలు కలిసి ప్రేమ్ సింగ్ బాపు గారిని చీరు జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యేకు భగవద్గీత అందజేత



బోథ్, జనవరి 12 (ప్రజా జ్యోతి )

బోథ్ మండలంలోని సోనాల గ్రామానికి చెందిన జై హింద్ సోషల్ మీడియా సమూహం సభ్యులు ఆదివారం నేరడి గొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో భగవద్గీత ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వ మానవ గ్రంథం భగవద్గీత అని పేర్కొన్నారు. అలాగే గీత సారాన్ని చదవడం మూలంగా జ్ఞానం పెంపొంది ఆధ్యాత్మికత అలవడమే కాకుండా మార్గదర్శక జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. గీత సారాంశం చదవడం అనుసరించడం వల్ల మానసిక ఉల్లాసా ఉత్తేజాన్ని జీవనానికి మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జైహింద్ సోషల్ మీడియా సమూహం గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన అదనపు ఎస్పీ రాజేష్ మీనా




నిర్మల్ అర్బన్ జనవరి 12 ( ప్రజా జ్యోతి )

అనుదినం ప్రజాక్షేత్రంలో తనదైన ముద్ర వేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజా జ్యోతి తెలుగు దినపత్రికను నిర్మల్ అదనపు ఎస్పీ రాజేష్ మీనా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలుపుతూ, ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అర్థమయ్యే రీతిలో ప్రచురణ జరిగే ప్రజా జ్యోతి సేవలను కొనియాడారు. ఇందులో నిర్మల్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, విలేకరి ఇసాక్ అలీ, ఇంతియాజ్ అలీ, యండి ఫహీం లు ఉన్నారు.

# దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద

### ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 12, (ప్రజా జ్యోతి )



దేశ ఖ్యాతిని ప్రపంచంలోని నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు వివేకానంద చౌక్ వద్ద నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ అపర మేధావి, భరతమాత ముద్దు బిడ్డ స్వామి వివేకానందా అని అన్నారు. జ్ఞానంతో లోకాన్ని జయించవచ్చని వివేకానంద చెప్పేవారని తెలిపారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, స్వామి వివేకానంద చూపిన మార్గంలో నడుస్తూ వారి ఆలోచనలను, సిద్ధాంతాలను మదిలో ఇముడుచుకొని, ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, స్వామి వివేకానంద యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ను పరామర్శించిన ఎమ్మెల్యే

### రూ 50 వేలు ఆర్థిక సహాయం

ఆదిలాబాద్ బ్యూరో జనవరి 12, (ప్రజా జ్యోతి )



సిర్పూర్ (యు) మండలం పాములవాడ వాసీ జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ ఇటీవల నాగార్జున సాగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం వారి ఇంటికీ వెళ్లి బాదిత విశ్వనాథ్ ను పరామర్శించారు. రోడ్డు ప్రమాద ఘటనకి గల కారణాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనవంతుగా 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ కు అందజేశారు. ఈ లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకొల తిరుపతి తదితరులు ఉన్నారు.

## వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో జనవరి 12, (ప్రజా జ్యోతి )

స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని వివేకానంద చౌక్ లో నిర్వహించిన జయంతి వేడుకల్లో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వివేకానందుడు చూపిన మార్గంలో యువత నడిచి ఉత్తమ వ్యక్తులుగా ఎదగాలని అన్నారు. కొందరి జీవితాలు సందేశాన్నిస్తాయని, ఇంకొందరి జీవితాలు జీవితాన్నిస్తాయని ఈ రెండు కలగలిపి అఖండ భారతం స్వామి వివేకానందుడు అని ఆయన పేర్కొన్నారు. బలమైన పునాది నిర్మించుకోవడానికి జ్ఞానాన్ని సంపాదించుకోవడానికి ఉత్తమమైన సమయం యువకులుగా ఉన్నప్పుడే సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పుట్టి పెరిగిన దేశాన్ని ప్రేమిస్తూనే వారసత్వ సంపద, సంస్కృతి ని కాపాడాలని భవిష్యత్ తరాలకు చాటి చెప్పే విధంగా ఉండాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతి పార్టీకి తీరని లోటు

### మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఇచ్చోడ రూరల్ జనవరి 12, (ప్రజా జ్యోతి )



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మైమూద్ ఖాన్ మృతి పార్టీకి తీరని లోటని లోటు అని తెలంగాణ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఇచ్చోడకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహిముద్ ఖాన్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్, కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ తో కలిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆదివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బ్లాక్ అధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన మహిముద్ ఖాన్ అకాల మరణం బాధాకరమని, వారు లేకపోవడం పార్టీకి తీరని లోటని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మార్కెట్ చైర్మన్ సత్యవతి కోటెష్, ఇచ్చోడ మండల ప్రెసిడెంట్ ముస్కు నారాయణ రెడ్డి, సిరి కొండ మండల ప్రెసిడెంట్ షేక్ ఇమామ్, రహిముద్దిన్, చంద్రయ్య, లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రదాన కార్యదర్శి నాగరాజు, బోథ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పొతారెడ్డి, ఆసిఫుల్లా ఖాన్, ముస్తాఫా, చౌహన్ శేషురావ్, ఇచ్చోడ యూత్ ప్రెసిడెంట్ క్రాంతి కిరణ్, టౌన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్, సద్దాం, రెండ్ల రాజన్న, అలీం, ఫేరోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు హక్కులతో పాటు విధులను నిర్వర్తించాలి

నిర్మల్ టౌన్ జనవరి, 12(ప్రజాజ్యోతి )




ప్రతి పౌరుడు హక్కుల తో పాటు తన విధులను నిర్వర్తించాలని డాక్టర్ అప్పల కావేరి ఫౌండేషన్ కోఆర్డినేటర్ పోలీస్ భీమేష్ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని నిర్మల్ పట్టణంలోని డాక్టర్ కావేరి గ్రంథాలయంలో యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ దీపక్ రెడ్డి, పాఠకులు మల్లేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ మంచి నాయకుడిని కోల్పోయింది

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

### మైమూద్ ఖాన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బొజ్జు పటేల్

*ఇచ్చోడ రూరల్ జనవరి 12, (ప్రజాజ్యోతి)*



ఇటీవల గుండెపోటుతో ఇచ్చోడ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెహముద్ ఖాన్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఇచ్చోడ లో ఉన్న వారి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. మైమూద్ ఖాన్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేడు ఓ మంచి నాయకుడిని కోల్పోయింద న్నారు. వారి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.వారి వెంట బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్, కిసాన్ సెల్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం,జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ వంతరావు,ఆర్టీఏ మెంబర్ దూట రాజేశ్వర్, ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్–సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ కరీం,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగపల్లి చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇక్బాల్, ఇంద్రవెల్లి పట్టణ అధ్యక్షుడు ఎండీ. జహిర్, కాంగ్రెస్ నాయకులు ఎండీ మసూద్, దాసండ్ల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది

*బెల్లంపల్లి, జనవరి 12(ప్రజాజ్యోతి)*



మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున అమ్మఒడి ఎన్‌జిఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బండి నర్సయ్య –లసుంబాయి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు కొడుకు –కోడలు బండి అశోక్ –లక్ష్మి (బెల్లంపల్లి తాళ్ళగురిజాల హెడ్ కానిస్టేబుల్) మనుమడు–మనుమరాలు అమరేందర్–శ్రావణి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డకూలీలకు, బాటసారులకు, సుమారు 200మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 308వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు బండి అశోక్,తాళ్ళగురిజాల హెడ్ కానిస్టేబుల్ దేవి రాజం, ఊదరి సమ్మయ్య అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య,గన్నెవరం తిరుమల చారి,మేదరి రవి,యండి యుసుఫ్,చెందు పట్ల లింగమూర్తి,కామేర శివ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు మున్నూరు కాపులు సత్తాచాటాలి

### – బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### – నస్పూర్ లో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళణం క్యాలెండర్ ఆవిష్కరణ

### – మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారాం

*నస్పూర్, జనవరి 12 (ప్రజాజ్యోతి):*




తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయితీ, మున్సిపాలిటీ, కార్పొరేట్ ఎన్నికల్లో తెలంగాణా వ్యాప్తంగా బీసీలు, మున్నూరు కాపులు ఐఖ్యత చాటి సత్తాచాటాలని తెలంగాణా మున్నూరు కాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం పిలుపునిచ్చారు.ఆదివారం నస్పూర్ కాలనీలోని ప్రెస్ క్లబ్ లో మున్నూరు కాపు సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రీపతి సురేష్ అధ్యక్షతన మున్నూరు కాపు కులస్తుల ఆత్మీయ సమ్మేళణం, సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా స్థాయి మున్నూరు కాపు సంఘం 2025 క్యాలెండర్ ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పల్లె భూమేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ తోట శ్రీనివాస్ లతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణాలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులున్నారని చెప్పారు. బీసీలు రాష్ట్రంలో 56 శాతం ఉన్నారని, అందులో 18 శాతం మున్నూరు కాపులున్నారని పేర్కొన్నారు. వెంటనే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల నియోజక వర్గంలో 70 వేల ఓటర్లున్నారని చెప్పారు. దేశ వ్యాప్తంగా చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపులు ఐఖ్యతోనే రాజకీయంగా, సామాజికంగా, ఆర్టికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. రానున్న మున్సిపాలిటీ, గ్రామాల స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మంది కాపు ప్రజాప్రతినిదులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కాపులను ఐఖ్యం చేయడంలో క్యాలెండర్ ఎంతగానో ఊతమిస్తుందన్నారు. సంఘం బలోపేతానికి అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా మున్నూరు కాపు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీపతి బాపురావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరెండ్ల శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధికార ప్రతినిది భాస్కర్ల రాజేశం, పట్టణ సమన్వయ కమిటి సబ్యులు మైదం రామకృష్ణ, పెంచాల వేణు, గుడాల మల్లేషం, ధర్ని మధూకర్, నాయకులు పడాల రవిందర్, వార్డు కన్వీనర్లు గాండ్ల ఆంజయ్య, పానగంటి సత్తయ్య, ఆకుల నరేందర్, ఆకుల లక్ష్మన్, రాళ్లబండి రాజన్న, గుమ్మడి తిరుపతి, అడె మధూకర్, సీపతి సదయ్య, అగ్గు సాగర్, పొగాకు రమేశ్, పెద్దపల్లి రామయ్య, రుకుం తిరుమల్, ఆకుల నరేందర్ పాల్గొన్నారు.

# యువత వివేకానందుని స్ఫూర్తితో రాణించాలి

### – నస్పూర్ పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్

*నస్పూర్, జనవరి 12 (ప్రజాజ్యోతి);*



భారత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని, వివేకానంద స్ఫూర్తితో యువత రాణించాలని బిజెపి నస్పూర్ పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆదివారం సిసిసి కార్నర్ లోని వివేకానందుని చిత్రపటానికి పూల మాల వేసి, నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వివేకానందుని స్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఆయన ఆశయాలను పీఎం మోదీ ఏడాదికి 10లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. యువత స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, యువత దేశానికి వెన్నుముకగా వారు సాధించలేనిది ఏదీ లేదు అని స్వామి వివేకానంద మాటలను స్ఫూర్తిగా తీసుకొని లక్ష సాధనలో అంకితభావంతో మనమందరం ముందడుగులు వేయాలని కోరారు. "శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీకు బానిస అవుతుంది" అంటూ అద్భుతమైన సందేశాన్ని ఇచ్చిన స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్న యువతీ యువకులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పబ్బతినేని కమలాకర్ రావు, కేశెట్టి నాగేశ్వరరావు, పోన్నవేని సదయ్య, కుర్ర చక్రవర్తి, కాదస్ భీమయ్య, మద్ది సుమన్, రవణవేణి శ్రీనివాస్, భద్రి శ్రీకాంత్, సత్యనారాయణ, నరేందర్, తిరుపతి, సుజిత్, రవి, రత్నం, రాకేష్, శ్రావణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



*నిర్మల్ టౌన్ టౌన్ జనవరి, 12(ప్రజాజ్యోతి)*

నిర్మల్ పట్టణంలోని స్థానిక మయూరి ఇన్ లో ఆదివారం 2008–09 అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 15 సంవత్సరాల తర్వాత మిత్రులందరికీ ఒక దగ్గరికి చేరి గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డాక్టర్లు గా, పోలీసు అధికారులుగా, రాజకీయ నాయకులుగా వివిధ రంగాల్లో స్థిరపడ్డ వారిని చూసి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ 15 సంవత్సరాల తర్వాత మిత్రులందరికీ కలుసుకోవడం ఆనందంగా ఉందని, గత జ్ఞాపకాలు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

# వివేకానందుని స్ఫూర్తితో బ్లాంకెట్స్ పంపిణీ

### యూత్ ఐకాన్ భారతదేశ గొప్ప ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద

### అభినవ సంతోష్ కుమార్

*బెల్లంపల్లి, జనవరి 12(ప్రజాజ్యోతి)*

లేవండి.. మేల్కోండి.. గమ్యం చేరేవరకూ ఆగకండి..' ప్రపంచంలోని యువతకు స్వామి వివేకానంద ఇచ్చిన మహోన్నతమైన సందేశం ఇది అనేక రకాల వైఫల్యాలు వైకల్యాల నడుమ బందీ అయిన జీవితాన్ని సమున్నతమైన లక్ష్యం ఆశయం దిశగా ముందుకు నడిపించేందుకు యువతకు ఆయన ఒకే ఒక ఆయుధాన్ని అందజేశాడు. అదే ధైర్యం.. సాహసం.. నిస్వార్ధంగా.. నిర్భయంగా జీవించడం. భయపడకుండా బతకడమే దైవత్వమని చెప్పారు తమను తాము తెలుసుకోవడం ద్వారా మాత్రమే దైవత్వాన్ని ఆవిష్కరించడం సాధ్యమవుతుంది. 'గొర్రెల గుంపులో పెరిగితే సింహమైనా సరే తన సహజ లక్షణమైన ధీరత్వాన్ని కోల్పోతుంది. పిరికితనంతో బతుకుతుంది తమ నిజ స్వరూపాన్ని మరిచిపోతే యువత కూడా అలాగే భీరువులా బతకాల్సి వస్తుంది అని స్వామి వివేకానంద మాటల్ని గుర్తు చేసుకుంటూ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కిష్టంపేట తంగళ్ళపల్లి తాండూర్ బస్టాండ్ ఏరియాలో 25 కుటుంబాలకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు ఏమూర్ల ప్రవీణ్ చల్లూరి రాజేందర్ జాడి ప్రశాంత్ జే కిరణ్ మైలారపు మధుసూదన్ కోంకుముట్టి సాహితి మైలారపు అక్షయ జాహ్నవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుని సతీమణి అంత్యక్రియలు

**– అంత్యక్రియలకు హాజరైన వివిధ జిల్లాల వైద్య సోదరులు**

**– మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దొంతుల మొండయ్య**



*నస్పూర్, జనవరి 12 (ప్రజాజ్యోతి):*

తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పగిడిపల్లి వెంకన్న సతీమణి పగిడిపల్లి లక్ష్మీ నరసమ్మ శనివారం సా.5:00 గంటలకు వయోభారం వృద్ధాప్యంతో పరమపదించినారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఆర్ఎంపీ, పిఎంపి వైద్య సోదరులు అంత్యక్రియలకు హాజరైనారు. ఆదివారం మధ్యాహ్నం బౌద్ధ నగర్, వారసుగూడ చౌరస్తా వద్ద,సికింద్రాబాద్ లో అంత్యక్రియలు జరిగాయి. ఈయొక్క అంతిమ యాత్రలో మంచిర్యాలకు చెందిన ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దొంతుల మొండయ్య హాజరైనారు. అంతిమయాత్రలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాలకు చెందిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పలువురు పదాధికారులు సంయుక్తంగా పగిడిపల్లి లక్ష్మీనరసమ్మకు స్వర్గలోక ప్రాప్తి పొందాలని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోనిబ్బరం కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ.. తెలంగాణ ఆర్ఎంపీ,పీఎంపీ వెల్ఫర్ అసోసియేషన్ తరఫున, ధన్వంతరి అనుభవ వైద్యుల సంఘం తరపున ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని పలువురు సభ్యులు తెలియజేశారు.



# ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన భారత పౌరుడు స్వామి వివేకానంద

**– జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు**



*నస్పూర్, జనవరి 12 (ప్రజాజ్యోతి ):*

ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన భారత పౌరుడు స్వామి వివేకానంద అని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి మాట్లాడుతూ స్వామి వివేకానంద సన్మార్గాన్ని ఆచరించి ప్రజలకు, ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలిచారని, ఆయన చూపిన మార్గం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని, హిందువుల ఔన్నత్యాన్ని వివరిస్తూ సర్వమత మహాసభలో తన ప్రసంగంతో భారతీయులను మేల్కొల్పారని అన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తిగా యువత ముందుకు సాగాలని అన్నారు. అనంతరం జాతీయ యువజన అవార్డు గ్రహీత టి. సత్తయ్యతో పాటు మార్వాడి యువ మంచ్, యువతరం, రక్త దాన స్వచ్ఛంద సంస్థలు, సమాజంలో ఉత్తమ సేవలు అందించిన స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ప్రతినిధులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, జిల్లాలోని దాదాపు 20 స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిఖని ఓపెన్ కాస్ట్ ను రద్దు చేయాలి

**అఖిలపక్ష సమావేశంలో కొయ్యాల ఏమాజి డిమాండ్**



*బెల్లంపల్లి, జనవరి 12(ప్రజాజ్యోతి )*

సింగరేణికి పుట్టిల్లు అయిన బెల్లంపల్లి పట్టణంలో శాంతిఖని ఓపెన్ కాస్ట్ గని ఏర్పాటును రద్దు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజి డిమాండు చేశారు. ఆదివారం రోజున బెల్లంపల్లి లోని ఎస్ సి కమ్యూనిటీ హాలు లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ ను ఏర్పాటు చేసి బెల్లంపల్లిని నిర్వీర్యం చేయడానికి కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. శాంతిఖని ఓపెన్ కాస్ట్ ఏర్పాటు ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే విరమించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు టి. శ్రీనివాస్, రామచందర్, మనిరాం సింగ్, చాంద్ పాషా, నిరాటి రాజన్న, గోవర్ధన్, లక్ష్మణ్, గడ్డల నారాయణ, రామ్మోహన్, శ్రీనివాస్, గౌస్, కలాలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు పీఫ్, ఈఎస్ఐ లో కోత విధిస్తున్న కాంట్రాక్టర్

**కాంట్రాక్టర్ తీరును నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలతో విధులు నిర్వహించిన ఆసుపత్రి సిబ్బంది**



*బెల్లంపల్లి, జనవరి 12(ప్రజాజ్యోతి )*

బెల్లంపల్లి ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది. అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా విధులు నిర్వహిస్తున్నారు. సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఆదివారం రోజున ప్రభుత్వ ఆసుపత్రి అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో ఆదివారం రోజున సిబ్బంది నల్ల బ్యాడ్జిలతో విధులు నిర్వహించారు. కాంట్రాక్టర్ ఇవ్వాలిసిన యూనిఫామ్, ఐడి కార్డులు ఇవ్వడంలేదు. ప్రతి నెల చెల్లించాలిసిన వేతనాలు, పీఫ్, ఈఎస్.ఐ సక్రమంగా చెల్లించడం లేదు. ఇప్పటికే 6 నెలలు వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. సిబ్బంది పట్ల కాంట్రాక్టర్ తీరు మార్చుకోవాలి. ప్రతి నెల వేతనాలు పీఫ్ ఈఎస్.ఐ చెల్లించాలి. లేకుంటే ఆందోళన పోరాటాలు చేస్తాము. ఈ కార్యక్రమంలో రమేష్ మల్లీశ్వరి జానకి చంద్రకళ విజయ తిరుమల మంగ శ్రీకాంత్ షేక్ ఇబ్రహీం అన్వర్ మాధవి పద్మ దేవేంద్ర మెహరిన్ శేఖర్ చంద్రమౌళి సందీప్ దీప పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత నలుగురి రిమాండ్



*బెల్లంపల్లి, జనవరి 12(ప్రజాజ్యోతి )*

బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో గంజాయి కొని తెచ్చి పంచుకుంటున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు, ఎస్సై వివరాల ప్రకారం రేచీని చెందిన రమణ ,రాకేష్ ,నాగార్జున, శ్రీనివాస్ ఈజ్గాం లో గంజాయి కొని తెచ్చి పంచుకుంటున్న సమయంలో పోలీసులు దాడి చేశారు వారిని అరెస్టు చేసి 1150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు, అట్టి వ్యక్తులను రిమాండ్ పంపించడం జరిగింది అని తెలిపారు.

# ముగ్గుల పోటీల విజేతలు వీరే!



*జన్నారం జనవరి 12 (ప్రజా జ్యోతి న్యూస్ )*

జన్నారం – పట్టణంలోని స్లేట్ పాఠశాల ఆవరణలో ఆదివారం తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. లావుడియా స్వప్న, జునుగురి శ్వేత, బండారు రవళి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. వారికి తాజా మాజీ సర్పంచ్ భూమేష్ బహుమతులను అందజేశారు. పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కస్తూరి సతీష్, జక్కు శ్రీనివాస్, భూతం శ్రీనివాస్, నరేందుల గోపాల్, అరవింద్, శ్రీనివాస్, బబ్లు ఉన్నారు.

# వివేకానంద జయంతి వేడుకలు



*బెల్లంపల్లి, జనవరి 12(ప్రజాజ్యోతి )*

బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసి గ్రౌండ్ వద్ద వివేకానంద జయంతి మరియు అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వివేకానంద విగ్రహానికి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ పూలమాలవేయడం జరిగింది. యువజన దినోత్సవ సందర్భంగా యువతకు స్ఫూర్తి కలిగించిన వివేకానంద స్ఫూర్తిని ఆశయాలను రేపటి పౌరులు అందరూ అనుసరిస్తూ పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పట్టణ కార్యదర్శి సల్లం సుమలత బూత్ అధ్యక్షులు జంగంపల్లి సాగర్ పులి ప్రశాంత్ మాదాసు ప్రీతం గౌస్ షేక్ బాబా ఓం సాయి మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



*జన్నారం, జనవరి 12 ( ప్రజాజ్యోతి )*

జన్నారం :జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ సయ్యద్ పసివుల్లా, దాముక కరుణాకర్, మామిడిపల్లి ఇందయ్య, దుమల్ల రమేష్, సయ్యద్ ఇబ్రహీం, అజ్మీర నందు నాయక్, MD అజార్, గాజుల సత్తయ్య, కోల పద్మారావు, ముత్యం రాజన్న, పాదం రాకేష్, అబ్దుల్ ముజ్జు, ఆకుల రాకేష్ గౌడ్, నస్పూరి సత్తయ్య, దుమల్ల ప్రవీణ్, ఉప్పు భూమరెడ్డి, కుంట పోశెట్టి, కంప సుధీర్ కుమార్, ఉర్వేత ధర్మ పటేల్, ఎల్లా నాగేందర్, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి తల్లులు రాజా మాత జిజాయి ధైర్యాన్ని అంది పుచ్చుకోవాలి 427 వ జయంతి కార్యక్రమం

**బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు: అశోక్ మహుల్కర్**

**జేత్వాన్ బుద్ధ విహార్ వాంకిడి**

*వాంకిడి, జనవరి 12 (ప్రజాజ్యోతి)*



వాంకిడి మండల కేంద్రంలోని నేటి ఆధునిక సమాజంలో ని ప్రతి తల్లి అల నాటి రాజమాత,ఛత్రపతి శివాజీ తల్లి జిజియాబాయిధైర్యాన్నిఅందిపుచ్చు కోవాలని ,తమ సంతానాన్ని శివాజీ లాగ తయారు చేయాలని భారతీయ బౌద్ధమహాసభ జిల్లాఅధ్యక్షులుఅశోక్ మహుల్కార్,మండల బిఎస్ఐ అధ్య క్షులు జైరాం ఉప్రే లు అన్నారు.ఆది వారం జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వ హించిన రాజమాత జిజియా బాయి 427వ జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఆనాడు శివాజీ పుట్టిన తరువాత, శాహాజీ భోస్లేను బీజాపూర్‌సుల్తాన్‌ఆదిల్షాహిపూణేకు పంపాడు, దాని కారణంగా శివాజీని పెంచే బాధ్యత పూర్తిగా తల్లి జిజాబా యిపై పడింది.బీజాపూర్ సుల్తానులు, ఉత్తర భారత మొగలుల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడంతో జిజియా బాయినుభద్రంగాపూనాదగ్గరలోగల శివనేది కోటలో ఉంచారు. ఈ శివనేది కోట పర్వత శ్రేణుల మధ్య ,కొండల మధ్య, పొలాల మధ్య ఉన్న గ్రామీణ ప్రాంతంలో శివాజీ పెరిగాడు.రాజ మాత జిజియా బాయి శివాజీకు చిన్న ప్పటి నుండి వీరోచిత గాథలు చెప్పి కొడుకునువీరునిగాతీర్చిదిద్దేదనీరు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబే ద్కర్ యువజన సంఘం ప్రధాన కార్య దర్శి దుర్గం సునీల్,ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్, దుర్గం శ్యామ్ రావు,సమాజ అధ్యక్షులు మహాత్మా రాజేంద్ర ప్రసాద్, కొబ్రగడే విలాస్,నా యకులు రోషన్ ఉప్రే,దుర్గం సందీప్, రాంటెకె ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ దల నాయకుడు దీపక్ ముండే,నాగ్ సేన్ ఉప్రే,ప్రసాద్ ఉప్రే,దుర్గంశ్రీనివాస్‌తది తరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద కప్ కబడ్డీ టోర్నమెంట్

**– విజేత అంకత్ పల్లి జట్టు**






*నస్పూర్'జనవరి 12 (ప్రజాజ్యోతి):*

రఘునాథ్‌వెరబెల్లిఫౌండేషన్‌ఆధ్వర్యంలో జాతీయ యువజనదినోత్సవంసంద ర్భంగా స్వామి వివేకానంద కప్ టోర్నమెంట్ నిన్న బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్య క్షులు రఘునాథ్ వెరబెల్లి గారు ప్రారంభించగా మొత్తం టోర్నమెంట్ లో 52 జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ లో భాగంగా ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ కు కన్నెపల్లిమరుగుఅంకత్‌పల్లిగ్రామజట్లుఫైనల్‌కిచేరాయి.ఫైనల్‌మ్యాచ్‌కురఘు నాథ్‌వెరబెల్లిగారుహాజరైఇరుజట్లక్రీడాకారులకుశుభాకాంక్షలుతెలిపిటాస్‌వేసి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ఇరు జట్లు మధ్య హోరాహోరీగా సాగిన మ్యాచ్ లో చివరగా అంకత్ పల్లి జట్టు విజయం సాధించగా కన్నెపల్లి జట్టు రన్నర్ గా నిలి చింది. విన్నర్ జట్టు కు రఘునాథ్ గారు 10 వేల రూపాయల క్యాష్‌ప్రైజ్ మరియు విన్నర్ ట్రోఫీ అందించారు అదే విధంగా రన్నర్ గా నిలిచిన కన్నెపల్లి జట్టుకు 5 వేల రూపాయలు క్యాష్‌ప్రైజ్ మరియు రన్నర్ ట్రోఫీ అందించడం జరిగింది. ఈ సంద ర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ.. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి తో ఆడినందుకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. యువత రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో రాణించాలని ఉద్దేశంతో ప్రతిఏడాది పోటీలు నిర్వహి స్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మన జిల్లా యువత కోసం మరిన్ని క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమల్లు హరి గోపాల్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, రజనీష్ జైన్, గుండా ప్రభాకర్, రమేష్ జైన్, బుద్దే లక్ష్మణ్, గురువయ్య, గోపతి రాజన్న, ఎనగందుల కృష్ణ మూర్తి, స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 427వ జీజా బాయి జయంతి






*సిర్పూర్ టి ప్రజాజ్యోతి జనవరి 13*

ఘనంగా 427వ జీజా బాయి జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని సిర్పూర్ మండల కేంద్రంలోని అరె కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చన్న పూరే శంకర్ ఆధ్వర్యంలో జీజా బాయి జయంతి వేడుకలు ఘనంగా ఆది వారం రోజున నిర్వహించారు.ముఖ్య అతిధిగా ఆదిలాబాద్ ఎం ఎల్ సి దండే విట్టల్ పాల్గొన్నారు. ముందుగా జీజమాత చిత్రపటానికి పూల మాలలు వేసి పూజ నిర్వహించారు.అనంతరం ఆరెకులస్తుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ దండే విట్టల్ కు ఆరె కులస్తులు శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా ఎం ఎల్ సి దండే విట్టల్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలో ఆరెకులస్తుల అధిక సంఖ్య ఉన్నారన్నారు అరె కులస్తులకు కమిటీ హాల్ భవనాలు లేక ఆరె కులా స్తులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు. త్వరలో సిర్పూర్ టీ మండల కేంద్రంలో 25 లక్ష రూపాయలు నిధులు మంజూరు చేస్తానని అయినా హామీ ఇచ్చారు. అదేవిధంగా ఉన్న సమస్యలు పరిష్కరిస్తా అన్నారు. ఈ కార్యక్ర మంలో. ఉపాధ్యక్షులు బొట్టుపల్లి మోహన్ మాజీ ఎంపిటిసి ఎలు మూలే కిషోర్ గౌర అధ్యక్షుడు ఎల్మలే శంకర్. గురుజీ అశోక్ ఆర్యా మాజీ జడ్పీ చైర్మన్ సీడం గణపతి. నగరాదే రాజు. చౌదరి భగవాన్. బోయర్ రమేష్ కీర్మారె శ్యామ్ రావు కీర్మారె నాగేందర్ ఒడ్డెటి నానయ్య. లోకందే వసంతరావు. దంద్రే దివాకర్. జడే కిషన్. చౌదరి నానాజీ. తిరుపతి లస్మయ్య. టీమ్రే భారత్. తోర్ గణేష్ పాల్ దేవేందర్. దంద్రే మధుకర్ చన్నపూర్ సాయినాథ్ బోయర్ విశ్వనాథ్. దంద్రే సంతోష్. కీర్మారె తరుణ్. బోర్కుట్ మోహన్. మనపల్లి దోను. తదితరులు పాల్గొన్నారు.